# ఉత్సాహంగా 'డ్యాన్స్ ఫర్ మీ' ఎంపికలు

**అరండల్‌పేట, న్యూస్‌టుడే:** యువతను ప్రోత్సహిస్తూ వారిలో దాగియున్న కళలను గుర్తించేందుకు పెప్సీకో శీతలపానీయం సెవెన్ అప్ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించిందని ముద్రా మ్యాక్స్ జోనల్ ఆక్టివేషన్ మేనేజర్ మురళీధర్‌గౌడ్ చెప్పారు. అరండల్ పేటలోని నండూరి కోటేశ్వరరావు కల్యాణ మండపంలో సెవెన్ అప్ లెమన్ గ్యాంగ్ గ్రూప్ డ్యాన్స్ ఎంపికలు ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా మురళీధర్‌గౌడ్ మాట్లాడుతూ సెవెన్ అప్ ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, హైదరాబాద్, నిజామాబాద్‌లో ఈపోటీలు జరుగుతాయన్నారు. తొలుతగా గుంటూరులో పోటీలను నిర్వహించామన్నారు. ఆయా జిల్లాల నుంచి ఎంపికైన మూడు గ్రూపులకు హైదరాబాద్‌లో స్టేట్ ఫైనల్స్‌లో పాల్గొంటారని, అక్కడ ఎంపికైన వారు జూన్‌లో చెన్నైలో జరిగే గ్రాండ్ ఫైనల్స్‌లో పాల్గొంటారన్నారు. గ్రాండ్ ఫైనల్స్‌లో సెవెన్ అప్ గ్రాండ్ అంబాసిడర్ అల్లు అర్జున్, శింబు న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తారని చెప్పారు. గ్రాండ్ ఫైనల్స్‌లో గెలుపొందిన గ్రూప్‌కు రూ.51 లక్షలు బహుమతిగా అందజేయటం జరుగుతుందన్నారు. పెప్సీకో అసిస్టెంట్ మేనేజర్ దయానంద్, ధన్‌రాజ్, రామ్‌ప్రసాద్, సిటీ ఆక్టివేషన్ మేనేజర్ సర్వేష్ తదితరులు పాల్గొన్నారు.






సినిమా పాటలకు యువత నృత్యం, యాంకరింగ్ చేస్తున్న దృశ్యం